పార్థసారథిని విచారించిన ఈడీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఇన్వెస్టర్ల షేర్లను బ్యాంకులలో తనఖా పెట్టిన కార్వీ ఎండీ పార్థసారథి మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారన్న అభియోగాలపై ఈడీ రెండవ రోజు విచారించింది. చంచల్‌గూడ జైలులోనే పార్థసారథిని ఈడీ అధికారులు విచారిస్తున్న విషయం తెలిసిందే. బ్యాంకుల నుంచి దాదాపు రూ. 500 కోట్ల వరకు రుణాలను తీసుకున్న పార్థసారథి ఆ డబ్బులో కొంత మొత్తాలను మనీలాండరింగ్‌కు వినియోగించినట్లు సీసీఎస్ పోలీసులు గుర్తించారు. దీంతో సీసీఎస్ పోలీసుల నుంచి కార్వీ సంస్థ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలను సేకరించి ఈడీ అధికారులు పలు అంశాలపై పార్థసారథిని ప్రశ్నిస్తున్నారు.

సిటీ ఆన్‌లైన్ సర్వీసెస్ లిమిటెడ్

701, 7వ అంతస్తు, ఆదిత్య ట్రేడ్ సెంటర్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038 తెలంగాణ, ఇండియా. సిఐఎన్ : ఎల్‌72200-టిజి1999పిఎల్‌సి032114 ఇ-మెయిల్ : corp@cityonlines.com, వెబ్‌సైట్ : cityonlines.com

22వ వార్షిక సర్వసభ్య సమావేశం, బుక్ క్లోజర్ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం యొక్క ప్రకటన

ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సిటీ ఆన్‌లైన్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సభ్యుల యొక్క 22వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) మంగళవారం 28వ రోజు సెప్టెంబరు, 2021 న ఉ.9.00 గం.లకు ఎజిఎం యొక్క నోటీసులో తెలిపిన వ్యాపారాన్ని నిర్వహించుటకు వీడియో కాన్ఫరెన్సింగ్ ("విసి")/ ఇతర ఆడియో విజువల్ పద్ధతులు ("ఓఎవిఎం")ద్వారా జరుగును. కొవిడ్-19 వ్యాప్తి కొనసాగుతున్న దృష్ట్యా సర్క్యులర్లు తేది ఏప్రిల్ 8, 2020, ఏప్రిల్ 13, 2020 మరియు జనవరి 13, 2021 (ఇవన్నీ కలిసి "ఎంసిఎ సర్క్యులర్లు"గా వ్యవహరించబడును)తో చదువుకొనే తన సర్క్యులర్ తేది మే 5, 2020 ప్రకారం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండా విసి/ఓఎవిఎం ద్వారా వార్షిక సర్వసభ్యసమావేశం (ఎజిఎం) నిర్వహించుటకు అనుమతించినది. కంపెనీల చట్టం 2013 ("చట్టం"), నిబంధనలు "సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ అవసరాలు) రెగ్యులేషన్స్ 2015 ("సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్") మరియు ఎంసిఎ సర్క్యులర్లు అనుసరించి కంపెనీ యొక్క ఎజిఎం విసి/ఓఎవిఎం ద్వారా జరుగును.

ఎజిఎం యొక్క నోటీసు మరియు వార్షిక నివేదిక యొక్క ఎలక్ట్రానిక్ ప్రతులు సెబీ సర్క్యులర్ తేది మే 12, 2020 అనుసరించి కంపెనీ /డిపాజిటరీలతో వారి ఇ-మెయిల్ ఐడిలు నమోదు కాబడిన వారికి 06.09.2021న వాటాదారులందరికీ పంపించబడినవి.

కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 91 నకు అనుగుణంగా కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ & వాటా బదిలీ పుస్తకాలు 22.09.2021 నుండి 28.09.2021 (రెండు రోజులు కలిపి) వరకు వార్షిక సర్వసభ్య సమావేశం నిమిత్తం మూసి ఉంచబడతాయి.

సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్‌ఎల్) ద్వారా విసి/ఓఎవిఎం ద్వారా ఎజిఎం హాజరు అవుటకు సదుపాయాన్ని సభ్యులకు కల్పించబడినది. సభ్యులు www.evotingindia.com వద్ద అనుమతించబడును.

కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 108 నిబంధనలు మరియు సెబీ (ఎల్‌ఓడిఆర్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 44 అనుసరించి సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్‌ఎల్) (రిమోట్ ఇ-ఓటింగ్) యొక్క ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం ద్వారా ఎజిఎం యొక్క నోటీసులో తెలిపిన అన్ని తీర్మానములపై ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా వారి ఓటును వేయు సదుపాయమును కంపెనీ ఏర్పాటు చేసినది. రిమోట్ ఇ-ఓటింగ్ ఉపయోగించుట అదే విధముగా ఎజిఎం తేదీన ఇ-ఓటింగ్ విధానము ద్వారా సభ్యులు ఓటు వేయు సదుపాయాన్ని సిడిఎస్‌ఎల్ వారిచే ఏర్పాటు చేయబడినది. సభ్యులందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా :

(i) 22వ ఎజిఎం యొక్క నోటీసులో తెలిపిన వ్యాపారాన్ని ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా ఓటింగ్ ద్వారా నిర్వర్తించవచ్చును.
(ii) రిమోట్ ఇ-ఓటింగ్ 25.09.2021న ఉ.గం.9.00 వద్ద ప్రారంభమవుతుంది.
(iii) రిమోట్ ఇ-ఓటింగ్ 27.09.2021న సా.గం.5.00 వద్ద ముగుస్తుంది.
(iv) ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా లేదా ఎజిఎం వద్ద ఓటు వేయుటకు అర్హతను నిర్ధారించుట కొరకు కటాఫ్ తేది 21.09.2021
(v) కంపెనీ వాటాలు కలిగియున్న మరియు ఎజిఎం యొక్క నోటీసు పంపిణీ తరువాత కంపెనీ యొక్క సభ్యుడిగా ఉన్న ఏ వ్యక్తి అయినా helpdesk.evoting@cdslindia.com నకు అభ్యర్థన పంపించడం ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చు.
(vi) సభ్యులు గమనించవలసింది ఏమనగా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ కొరకు ఎజిఎం జరుగు సమయంలో కూడా అందుబాటులో ఉంటుంది మరియు విసి సదుపాయం ద్వారా ఎజిఎంలో పాల్గొన్న సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ లేదా మరేవిధంగా నైనా తీర్మానాల ఆన్సం టైపై వారి ఓటు వేయని వారు ఎజిఎం వద్ద ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు వేయుటకు అర్హులు. ఎజిఎంనకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వేసిన సభ్యులు ఎజిఎంనకు హాజరు కావచ్చును కానీ తిరిగి వారి ఓటును వేయుటకు అర్హులు కారు.
(vii) వారి ఇ-మెయిల్ చిరునామాలు నమోదు కాబడని సభ్యులు 22వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క నోటీసుతో పాటు వార్షిక నివేదిక 20-21 యొక్క ప్రతులు సేకరించుటకు డిపాజిటరీలు/కంపెనీ/రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్ అనగా ఎక్సెల్ షాడెక్ సిస్టమ్స్ లిమిటెడ్ వారితో వారి ఇ-మెయిల్ చిరునామాలు నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది.
(viii) ఎజిఎం యొక్క ప్రకటన కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.cityonlines.com /మరియు సిడిఎస్‌ఎల్ యొక్క వెబ్‌సైట్ https://www.evotingindia.com పైఅందుబాటులో ఉన్నది.
(ix) ఏవైనా విచారణల కొరకు సభ్యులు సభ్యుల కొరకు తరచుగా అడుగు ప్రశ్నలు (ఎఫ్‌ఎక్యూలు) మరియు https://www.evotingindia.co.in యొక్క డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద అందుబాటులోగల వాటాదారులకొరకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను చూడవచ్చును లేదా శ్రీ ఎస్.రాఘవరావు, చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, 701, 7వ అంతస్తు, ఆదిత్య ట్రేడ్ సెంటర్, అమీర్‌పేట, హైదరాబాద్-500038,తెలంగాణ ఇ-మెయిల్ ఐడి : corp@cityonlines.com ఫోన్: 040-66416882 వద్ద సంప్రదించవచ్చును.

సిటీ ఆన్‌లైన్ సర్వీసెస్ లిమిటెడ్ కొరకు
సం/- ఎస్.రాఘవ రావు
చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్: 01441612

ప్రదేశం : హైదరాబాద్
తేది : 06.09.2021

Department of Atomic Energy
Hyderabad Regional Purchase Unit

e-TENDER NOTICE

Regional Director (P&S), HRPSU, Nuclear Fuel Complex, ECIL Post, Hyderabad 500062 invites online tenders as given below:

1. (a) Tender Enquiry No. **DPS/HRPU/NFC/E-E-13901/PT/TPT/ENG/17294** (b) Description **Design, manufacturing, performance testing, Supply of Stainless Steel Ball Valves along with Electric actuator, Manual operated stainless steel ball valves and vertical mounting spring return wafer type non return valves for NFC, KOTA– Qty - 1 set** detailed Specifications as per Annexure (c) Last Date for Submission of .Pre- Bid Online: **06/09/2021 up to 2:00 PM** (d) Last Date for Submission of Bid online:**04/10/2021 up to 2:00 PM** (e)Tender Fee: **NIL** (f) EMD: **NIL, subject to submission of Bid Security Declaration**.
2. (a) Tender Enquiry No. **DPS/HRPU/NFC/E-20505/SPT/MTL/7818** (b) Description: **High Purity Magnesium Ingots of Grade-I -Qty -150 MT** detailed Specifications as per Annexure (c) Last Date for Submission of Bid Online: **30/09/2021 up to 2:00 PM** (d) Tender Fee: **NIL** (e) EMD: **NIL, subject to submission of Bid Security Declaration**.
3. (a) Tender Enquiry No. **DPS/HRPU/NFC/PT/TPT/MTL/7742** (b) Description: **High Purity Magnesium Ingots of Grade-I Qty-900 MT** detailed Specifications as per Annexure (c) Last Date for Submission of Bid Online: **25/10/2021 up to 2:00 PM** (e) Tender Fee: **NIL** (f) EMD: **NIL, subject to submission of Bid Security Declaration**.
4. (a) Tender Enquiry No. **DPS/HRPU/NFC/e-/PT/CAP/11423** (b) Description – **Supply, Packing, Forwarding, Safe Delivery, Installation, Commissioning & training of 8 nos. of Alpha Hand, Clothing & Beta/Gamma Foot Monitors to NFC, Kota Qty- 8 Nos**. detailed Specifications as per Annexure (c) Last Date for Submission of Bid Online: **12/10/2021 up to 2:00 PM** (d) Tender Fee: **NIL** (e) EMD: **NIL, subject to submission of Bid Security Declaration**.
5. (a) Tender Enquiry No. **DPS/HRPU/NFC/e-16713/PT/CAP/11457** (b) Description: **Pulsed Jet air cleaning system Qty-1 No's** detailed Specifications as per Annexure (c) Last Date for Submission of Bid Online: **14/10/2021 up to 2:00 PM** (d) Tender Fee: **NIL** (e) EMD: **NIL, subject to submission of Bid Security Declaration**.
6. (a) Tender Enquiry No. **DPS/HRPU/NFC/E-22198/PT/CHEM/9588** (b) Description **Dilute Nitric Acid as per is 264 Qty-2200 MT** detailed Specifications as per Annexure (c) Last Date for Submission of Bid Online: **17/09/2021 up to 2:00 PM** (d) Tender Fee: **NIL** (e) EMD : **NIL, subject to submission of Bid Security Declaration**.
7. (a) Tender Enquiry No. **DPS/HRPU/NFC/E-22204/PT/CHEM/9590** (b) Description - **Anhydrous Ammonia in Tankers Qty-1000 MT** detailed Specifications as per Annexure (c) Last Date for Submission of Bid Online: **16/09/2021 upto 2:00 PM** (d) Tender Fee: **NIL** (e) EMD: **NIL, subject to submission of Bid Security Declaration**.
8. (a) Tender Enquiry No. **DPS/HRPU/NFC/E-22301/PT/CHEM/9589** (b) Description - **Argon Gas, Qty. 63000 cum** detailed Specifications as per Annexure (c) Last Date for Submission of Bid Online: **16/09/2021 up to 2:00 PM** (d) Tender Fee: **NIL** (e) EMD: **NIL, subject to submission of Bid Security Declaration**.
9. (a) Tender Enquiry No. **DPS/HRPU/NFC/E-21846/PT/T&C/1499** (b) Description - **Transportation Of DNA from M/S. Deepak Fertilisers to NFC, Hyderabad, Qty-5000 MT** detailed Specifications as per Annexure (c) Last Date for Submission of Bid Online: **25/09/2021 up to 2:00 PM** (d) Tender Fee: **NIL** (e) EMD: **NIL, subject to submission of Bid Security Declaration**.
10. (a) Tender Enquiry No. **DPS/HRPU/NFC/E-20795/PT/T&C/1502** (b) Description - **Transportation Of Consignment from NFC to ZC, Pazhayakayal and back** detailed Specifications as per Annexure (c) Last Date for Submission of Bid Online: **18/09/2021 up to 2:00 PM** (d) Tender Fee: **NIL** (e) EMD: **NIL, subject to submission of Bid Security Declaration**.

Visit https://etenders.dpsdae.gov.in for details.

[DPS/HRPU/NFC/2122/14]

పింఛన్ల కోసం..

15లక్షల మంది ఎదురుచూపులు

- 57 ఏళ్ళు నిండిన వారివే 9.50 లక్షల దరఖాస్తులు
- కొత్త పింఛన్ల పరిశీలన మరింత జాప్యం
- పింఛన్లు తొలగించిన వారి స్థానంలో కొత్తపేర్లు చేర్చలేదు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో కొత్త పింఛన్ల కోసం సుమారు పదిహేను లక్షల మంది ఎదురు చూస్తున్నారు. రెండేళ్ల క్రితం వివిధ కేటగిరిల్లో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారే కాకుండా ప్రస్తుతం 57 ఏళ్ళు నిండిన వారి దరఖాస్తులు తొమ్మిది లక్షల యాభై వేల వరకు ఉన్నాయి. పాత, కొత్త దరఖాస్తులు కలిపి పదిహేను లక్షల మంది ఉంటారని అంచనా. పింఛన్ నిబంధనల మేరకు ఒంటరి మహిళలు, ప్రమాదాల కారణంగా దివ్యాంగులుగా మారిన వారు, ఫైలేరియా బాధితులు, హెచ్ఐవి రోగులు, 50 ఏండ్ల నిండిన గీత, నేత కార్మికులు, అప్పటి పాత నిబంధనల మేరకు 65 ఏళ్ళు నిండిన వారు 2018 నుంచి 2020 డిసెంబర్ వరకు మొత్తం మూడు లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. వారిలో ఒక లక్షా 20 వేల మంది అర్హులను గుర్తించినప్పటికీ వారిలో 80 శాతం మందికి పింఛన్లు మంజూలు చేయడం లేదని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 39,36,521 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. వారిలో వృద్ధప్య పింఛన్‌దారులు 13,19,300 మంది, వితంతువులు 14,43,648 మంది, దివ్యాంగులు 4,89,648 మంది, నేత కార్మికులు 37,342 మంది, కల్లుగీత కార్మికులు 63,942 మంది, హెచ్ఐవి రోగులు 28,582 మంది, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు 14,410 మంది, బీడీ కార్మికులు 4,09,621 మంది, ఒంటరి మహిళలు1,32,298 మంది పింఛన్ల లబ్ధిపొందుతున్నారు. ఆసర పథకం కింద వృద్ధులు నెలకు 2016 రూపాయలు, దివ్యాంగులు నెలకు 3016 రూపాయల పింఛన్‌ను అందు కుంటున్నారు. పింఛన్ పథకం కింద సుమారు రూ. 12 కోట్లను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు అధికా రులు చెబుతున్నారు. 2020 వార్షిక ఏడాదిలో చని పోయిన లబ్ధిదారులతో పాటు వరసగా మూడు నెలల పింఛన్ తీసుకోని 1,16,534 మంది ఆసర లబ్ధిదారుల పేర్లను జాబితా నుండి అధికారులు తొలగించారు. తొలగిం చిన వారి స్థానంలో కొత్త వారి పేర్లను చేర్చ లేదు. దరఖాస్తు చేసుకుని ఏండ్లు గడుస్తున్నా పింఛన్లు మంజూరు కావడం లేదని వృద్ధులు వాపోతున్నారు.

కొత్త పింఛన్ల పరిశీలన మరింత జాప్యం

ఆసర పింఛన్ లబ్ధిదారుల అర్హత వయస్సు 57 ఏళ్ళకు తగ్గించడంలో సుమారు 9.50 లక్షల దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. వాస్తవానికి దరఖాస్తులను వెనువెంటనే పరిశీలించి ఈనెల నుంచేలబ్ధిదారులు పింఛన్లు అందజేయాలని ప్రభుత్వం భావించింది. అయితే లబ్ధిదారుల ఎంపికలో మార్గదర్శకాల విడుదల జాప్యం వంటి కారణాల వలన అక్టోబర్ నుంచి లబ్ధిదారులకు పింఛన్లు అందవచ్చని అధి కారులు చెబుతున్నారు. దరఖాస్తుల్లో ఏమైనా అను మానాలు ఉంటే దరఖాస్తుదారుల ఇంటికి వెళ్ళి క్షేత్రస్థాయి పరిశీలన అనంతరమే పింఛన్ మంజూరు చేయ డం జరుగుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కొత్తగా పింఛన్ల కోసం లక్షల సంఖ్యలో లబ్ధిదారులను ఎంపిక చేయడం వలన ప్రభుత్వం మీద అదనంగా మరో రూ.300 కోట్లు మేర భారం పడే అవ కాశముంది.

19 నెలలుగా జీతాల్లేవ్..

- ఎలా బతికేదంటున్న కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: జీతాలు సమయానికి అందక కేజీబీవీ (కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయం) పాఠశాలల కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 118 మంది కేజీబీవీ ఉద్యోగుల్లో కొంతమందికి గత 19 నెలలుగా, మరికొంత మందికి 12 నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. నెలలు తరబడిగా ఎక్కని ఆఫీస్ గడప, కలవని అధికారి, ప్రజాప్రతినిధి లేరంటూ వారు వాపోయారు. పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరుతూ ఉపాధ్యా యులు, ఉద్యోగులు సోమవారం హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ ఉన్న తాధి కారులను కలిసినట్లుగా టీఎస్‌టీటీఏఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఇక ఓపిక నశించి ఉద్యమమే శరణ్యమని భావించి ఈ నెల 21న పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపు ఇస్తూ అధికారులకు నోటీస్‌లు సమర్పించినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలో కేజీబీవీ పాఠశాలల్లో ఎస్ఓ, సీఆర్‌టీ, పీజీసీఆర్‌టీ, ఏఎన్ఎం, అకౌంటెంట్స్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన సుమారు 118 మంది పనిచేస్తున్నారు. వీరికి జీతాలు అందక కుటుంబం గడవని పరిస్థితి ఉందన్నారు. కేజీబీవీలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగ ఉపాధ్యాయులకు 11 పీఆర్సీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సెలవు దినాలను 15 నుంచి 27కు పెంచాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పెండింగ్ ఉన్న టీఆర్టీ- 2017 నియామక ప్రక్రి యను పూర్తి చేసి గిరిజన అభ్యర్థులకు న్యా యం చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయులకు హేతుబద్ధీకరణ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

CHANGE OF NAME

I Vignika Sagar W/o Methuku Shashank Bhushan R/o 2-4-884 To 886, Nimboliadda, Kachiguda, Himayathnagar, Hyderabad 500027. have changed my name to Vignika

తెలంగాణ ప్రభుత్వము
శంషాబాద్ మున్సిపల్ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

ఎల్.ఆర్ నెం.ఇ1/84/ఎస్‌హెచ్‌డిఎం/2021 తేది: 04-09-2021

1. టైపింగు 2. దినపత్రికల సప్లయ్ మరియు ఎంబసీ సెట్ అర్స్, ఎల్ఇడి డైట్లు అప్లికేషన్లు. 3. కెమికల్, ట్రాక్టర్ & డోజర్ నిమిమెంటుకు కొరకు నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. టెండరు: 07-09-2021న సా. 4.30 గం.ల వరకు స్వీకరించబడి అదే రోజున సా. 4.35 గం. లకు టెండరు దారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో కమిషనర్, శంషాబాద్ మున్సిపాలిటి వారిచే తెరవబడును. టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేది: 04-09-2021న సా.4.30 గం.ల నుండి. ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్లు సమర్పించుట: 07-09-2021న సా.4.30 గం.ల వరకు. టెండర్లు తెరుచుట: 07-09-2021న సా.4.35 గం.లకు. తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటిఫికేషన్ అనగా. https://tender.telangana.gov.in దర్శించండి లేదా శంషాబాద్ మున్సిపాలిటి కార్యాలయంను ఫోన్ నెం: 7337323577, 9849907778. పై సంప్రదించగలరు.

సం/- కమిషనర్, శంషాబాద్ మున్సిపాలిటి

Ro.No. 15690-PP/CL/Advt/1/2021-22, Dt: 06.09.2021

పెన్నా చార్జిషీట్‌లో పేరు తొలగించాలి

- ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిటిషన్
- 13న కౌంటర్ దాఖలు చేయాల్సిందే సీబీఐకి కోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పెన్నా చార్జిషీట్ నుంచి తన పేరును తొలగిం చాలంటూ ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌పై తదుపరి విచారణ రోజున కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని న్యాయస్థానం ఆదేశించింది. సోమవారం జగన్ అక్రమాస్తుల కేసు విచారణ సీబీఐ, ఈడీ కోర్టులో జరిగింది. జగన్ డిశ్చార్జ్ పిటిషన్‌పై కౌంటరు దాఖలుకు సీబీఐ మరోసారి గడువు కోరింది. ఇదే చివరి అవకాశమని పేర్కొన్న కోర్టు తదుపరి విచారణ రోజున జగన్‌తో పాటు పెన్నా సిమెంట్ పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం తెలిపింది. పెన్నా సిమెంట్స్ నుంచి తన పేరును తొలగించాలని ఎంపీ విజయసాయిరెడ్డి కూడా డిస్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. జగతి పబ్లికేషన్స్, కార్మెల్ ఏషియా కంపెనీలు కూడా డిశ్చార్జ్ పిటిషన్‌ను దాఖలు చేశాయి. సబితా ఇంద్రారెడ్డి, శామ్యూల్, రాజగోపాల్ డిశ్చార్జ్ పిటిషన్‌లతో పాటు పెన్నా చార్జిషీట్‌పై విచారణ ఈ నెల13 కు వాయిదా వేసింది.

అంబేద్కర్‌కు ఇంకెన్నాళ్లు బందీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వల్లే తెలంగాణ కల సాకరమైందని, కానీ తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్‌కు అవమానం జరగడం దురదృష్టకరమని వివిధ రాజకీయ పార్టీల నేతలు, కుల సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్ 3 లేకపోతే ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదని, కేసీఆర్ సీఎం అయ్యేవారు కాదని వివరించారు. మూడేళ్ల క్రితం పంజాగుట్ట సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే ముక్కలు, ముక్కలు చేసి చెత్తకుప్పలో వేయడమే కాకుండా.. మరొకవిగ్రహం ప్రతిష్ఠిస్తే పోలీస్‌స్టేషన్‌లోపెట్టడం దుర్మార్గమైన చర్య అని పలువురు వక్తలు ఖండించారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు వి. హనుమంతరావు ఆధ్వర్యంలో సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'అంబేద్కర్ బందీఖానాలో ఎన్ని రోజులు.. అంబేద్కర్ స్వేచ్ఛ ఎప్పుడు ' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీజేఎస్ అధ్యక్షుడు కోదండరామ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి, అమాలపురం మాజీ ఎంపీ హర్షకుమార్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాల నేతలు హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహాన్ని పంజాగుట్ట సర్కిల్‌లోనే పునప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. దళిత, బహుజన వాదాన్ని అణిచివేసే దోరణిలో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని కోదండరామ్ దుయ్యబట్టారు. అంబేద్కర్‌నే అవమానించిన సీఎం కేసీఆర్.. దళిత బంధు పేరుతో మరోసారి మోసంచేయడానికి ప్రయత్నం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి అన్నారు. దళితులు ఆర్థికంగా ఎదగడమే కాకుండా ఆత్మగౌరవం కూడా ముఖ్యమన్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మోక్షం కలగకుంటే.. అసెంబ్లీ సమావేశాల తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి దండోరా వేస్తానని వీహెచ్ హెచ్చరించారు. సీఎం కేసీఆర్ తమిళనాడు సీఎం స్టాలిన్‌ను చూసి నేర్చుకోవాలన్నారు.

స్వచ్ఛ ఫిల్మోంకా మహోత్సవ్ షార్టు ఫిలిం పోటీలకు

తెలంగాణ నుంచి 1,394 దరఖాస్తులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్వచ్ఛ ఫిల్మోంకా మహోత్సవ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న షార్టు ఫిలిం పోటీలకు తెలంగాణ నుంచి 1,394 దరఖాస్తులు వెళ్ళాయి. ఈ పోటీలకు దేశ వ్యాప్తంగా 4,340 గ్రామ పంచాయితీలు , స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తు చేసుకోగా వాటిలో అత్యధికంగా తెలంగాణ నుంచే 1,394 దరఖాస్తులు అందాయి. ఆ తర్వాత స్థానంలో ఆంధ్రప్రదేశ్ నుంచి 623 దరఖాస్తులు అందాయి. మిగిలిన ఏ రాష్ట్రం లోనూ దరఖాస్తుల సంఖ్య మూడు వందలు మించకపోవడం గమనార్హం. ఈ పోటీల్లో పాల్గొనేందుకు గ్రామ పంచాయితీల్లో ప్లాస్టిక్, తడి, పొడి వ్యర్థాల నిర్వహణ, ప్రజల ప్రవర్తనలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రవేశపెట్టిన విధానాలపై ఐదు నిమిషాల నిడివి గల వీడియోను చిత్రీకరించి దరఖాస్తుతో పాటు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ పోటీలకు విధించిన నిబంధన అంశాలన్నీ పల్లె ప్రగతిలో చేపట్టినవే కావడంతో సర్పంచ్‌లు పోటీపడి దరఖాస్తు చేశారు.

పోడు భూములకు పట్టాలివ్వండి

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : పోడు భూములకు పట్టాలిచ్చి తమకు న్యాయం చేయాలని ఖమ్మం జిల్లా పోడు మహిళలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొణిజర్ల మండలం ఎల్లంనగర్‌కు చెందిన వారు అక్కడి భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్నారు. అవి ప్రభుత్వ భూములంటూ స్వాధీనం చేసుకునేందుకు వచ్చిన అధికారులపై దాడి చేశారనే నెపంతో పోలీసులు 23 మందిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అరెస్టైన ఆడవారిలో బాలింతలు కూడా ఉండడంతో ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ జాతీయ బీసీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కమిషన్ సెప్టెంబర్ 6వ తేదీన హాజరు కావాలంటూ ఖమ్మం జిల్లా కలెక్టర్, ఖమ్మం పోలీస్ కమిషనర్, ఖమ్మం డీఎఫ్‌వోకు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ జాతీయ నాయకులు, తెలంగాణా రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆధ్వ ర్యంలో నలుగురు బాధిత మహిళలు సోమవారం ఢిల్లీలోని బీసీ కమిషన్ ముందు హాజరయ్యారు. తమ గోడును కమిషన్‌కు నివేదించారు. అనంతరం వారు తెలంగాణా భవన్‌కు వచ్చి విలేకరుల సమావేశం నిర్వహించారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లా డుతూ... రాష్ట్ర ప్రభుత్వ దమననీతికి చరమగీతం పాడే సమయం వచ్చిందన్నారు. గిరిజనులకు పట్టా లు ఇవ్వాల్సిందిపోయి, ఎలాంటి అవగాహన కల్పిం చకుండా మహిళల పట్ల అటవీశాఖాధికారులు, పోలీసులు విచక్షణారహితంగా వ్యవహరించారన్నారు. గతంలో రైతులకు బేడీలు వేసిన అదే ఖమ్మంలో ఇప్పుడు బాలింతలను జైలుపాలు చేశారని విమర్శిం చారు. బీసీ కమిషన్ ఆదేశించినా అధికారులెవరూ హాజరు కాలేదని, వారి ఆదేశాలను కూడా ధిక్కరిం చా రని పొంగులేటి అన్నారు. బడాబాబులు చెరువులు, కోట్ల విలువైన భూములను కబ్జా చేస్తున్నా ఎలాంటి చర్యలు చేపట్టకుండా పేదలపై ప్రతాపం చూపిస్తున్నా రని ఆరోపించారు. మంగళవారం బాధిత మహి ళలతో కలిసి కేంద్ర మంత్రిని కలుస్తామని చెప్పారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ... 30 ఏళ్లుగా తాము ఆ భూముల్ల